Regd. No. H.N.L. 18

2-4-1993 శుక్రవారం 12 పేజీలు సంపుటి : 64 సంచిక :14 విడిప్రతి : రు. 2.00 లు

# జమీన్‌రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట రామానాయుడు

### నన్ను పిచ్చికుక్క అన్నవారితో నా సంబంధాలు బ్రహ్మాండం

## కోట్లపై శేషన్ విసుర్లు

ఎన్నికల సంఘం ప్రధానాధికారి శ్రీ టి.ఎన్. శేషన్‌కు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డికి మధ్య 'నిప్పు-ఉప్పు' సంబంధం వుందన్న సంగతి అందరికీ తెలిసిందే. పాణ్యం, రాయచోటి ఉపఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా నగరానికి వచ్చిన శేషన్ విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్నప్పుడు 'కోట్ల' ప్రస్తావన వచ్చినప్పుడల్లా నిప్పు మీద పడ్డ ఉప్పులాగా చిట పట లాడారు.

విలేఖరి: కోట్ల విజయభాస్కర రెడ్డితో మీ సంబంధాలు ఎలా ఉన్నాయి.

శేషన్: నాకు అందరితో

కొరవ 7 వ పేజీలో

# పాణ్యం ఎన్నిక తర్వాత తడాఖా చూపిస్తాడా?

పాణ్యం ఉపఎన్నిక తర్వాత రాష్ట్ర మంత్రి వర్గంలో పెద్ద ఎత్తున మార్పులూ చేర్పులు చేయాలని ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర రెడ్డి యోచిస్తున్నారు. కోట్ల ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిననాటి రాజకీయ పరిస్థితులను బట్టి నేదురుమల్లి జనార్దన రెడ్డి వర్గీయులకు మంత్రి వర్గంలో పెద్ద పీట వేయాల్సి వచ్చింది. దీని వల్ల మంత్రి వర్గమంతా జనార్దన రెడ్డిదే అన్న అపోహ బలంగా నాటుకుంది. రాష్ట్ర రాజకీయాలలో బలమైన వై.ఎస్. వర్గీయులకు మంత్రి వర్గంలో గుండు సున్నా చుట్టడం, మర్రి చెన్నారెడ్డి మనుషులను అంతగా పట్టించుకోక పోవడం మైనస్ పాయింట్లుగా కోట్ల గుర్తించారు. వచ్చే సాధారణ ఎన్నికల్లో పార్టీని సమాయత్తం చేసేందుకు అన్ని వర్గాలను కలుపుక పోవడ మొక్కటే తక్షణ కర్తవ్యమని కోట్ల భావిస్తున్నారు. అలాగే నేదురుమల్లి వర్గీయులను కూడా కాస్తంత కిందకు దించి మంత్రి వర్గాన్ని తన అదుపు ఆజ్ఞలలో పెట్టుకోవాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ఈసారి జరగబోయే మంత్రి వర్గం మార్పులు చేర్పులలో నేదురుమల్లి మనుషులుగా ముద్రపడిన ఒకరిద్దరికి ఉద్వాసన పలకడం ద్వారా ముఖ్యమంత్రిగా తన అస్తిత్వాన్ని చాటు కోవాలని కోట్ల ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. నెల్లూరు జిల్లా మంత్రి పసల

### ప్రతిపక్షాల నుంచి ప్రశంసలు, ప్రధాని నుంచి ప్రోత్సాహం, ముఖ్యమంత్రిలో అత్యుత్సాహం !

పెంచలయ్యను తొలేందుకు ముఖ్యమంత్రికి ధైర్యం చాలక పోవచ్చు. నెల్లూరు జిల్లాకు సంబంధించి నంత వరకు నేదురుమల్లికి తెలీకుండా కోట్ల రాజకీయ నిర్ణయాలు తీసుకోక పోవచ్చు. అయితే నేదురుమల్లి నీడ వున్న కోనేరు రంగారావు, కన్నా లక్ష్మీ నారాయణ, కార్మిక మంత్రి జనార్దన రెడ్డి వంటి వారి విషయంలో ముఖ్యమంత్రి పునరాలోచించే అవకాశ ముందని అభిజ్ఞ వర్గాల భోగట్టా. అయితే పి. జనార్దన రెడ్డి లేకుండా హైదరాబాదు నగరాన్ని నెట్టుకు రావడం చిన్న విషయం కాదు. జనార్దన రెడ్డిని తొలగించని పక్షంలో మర్రి చెన్నారెడ్డి కొడుకు మర్రి శశిధర రెడ్డికి మంత్రి పదవి ఇచ్చి పి. జనార్దన రెడ్డి అధికారానికి కొంత వరకు అడ్డు కట్ట వేసే అవకాశం లేక పోలేదు. కృష్ణా జిల్లాకు చెందిన కోనేరు రంగారావుకు మాత్రం దెబ్బ తప్పేట్లు లేదు. ఆ జిల్లాకు చెందిన మంత్రి కనుమూరి బాపిరాజు రాజీనామా తర్వాత ''కాపు'' లకు మంత్రి పదవి ఇవ్వాలని ఆ జిల్లాలోని బలమైన కమ్మ వర్గీయులు కోట్లతో మంతనాలు జరుపుతున్నారు. డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి వర్గీయుల్లో ఇద్దరు ముగ్గురికి ఈ సారి ఖాయంగా మంత్రి పదవులు దక్కడం ఖాయం అనిపిస్తోంది. అసమ్మతి ముద్ర వేసుకున్న వై.ఎస్. ఈ సారి తన అసమ్మతిని ఢిల్లీ వరకే పరిమితం చేసి, రాష్ట్రంలో కోట్లతో చేయి చేయి కలిపి నడుస్తున్నారు. ప్రధాన మంత్రి పి.వి. నరసింహా రావును తీవ్రంగా విమర్శిస్తు బహిరంగ ప్రకటనలు చేసిన వై.ఎస్.ను ఇటీవలి ఏఐసిసి సభలకు రాకుండా చేసి, తటస్థంగా వుండేట్లు చేయడంలో కోట్ల పాత్ర వుంది. వై.ఎస్. కూడా రాష్ట్ర పరిస్థితులను బట్టి తన వర్గీయులకు మంత్రి పదవులు ఇప్పించు కోవడానికి ఏఐసిసి సభలకు ముఖం చాటేసి రాయచోటిలో ఉపఎన్నికల ప్రచారంతో కాలక్షేపం చేస్తున్నారు. పి.వి. పట్ల వై.ఎస్. మౌనముద్ర దాల్చడంతో కోట్ల కూడా సంతోషంగా ఉన్నారు పైగా రాయలసీమ ఉపఎన్నికల్లో వై.ఎస్. చెమటోడ్చడం పట్ల కోట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారట. రాయచోటిలో తన వర్గీయుడికి టిక్కెట్టు ఇచ్చినందుకు వై.ఎస్. తృప్తిగా వున్నా హోం మంత్రి మైసూరా రెడ్డి వెన్ను పోటు పొడుస్తారేమో నన్న భయం వై.ఎస్. కుంది. అందుకే రాయచోటి ఎన్నికను ఆయన సవాలుగా తీసుకొన్నారు. పోలీసులు, శాంతి భద్రతలకు సంబంధించినంత వరకు వై.ఎస్. హోం మంత్రిని సంప్రదించ కుండా నేరుగా కోట్లతోనే మాట్లాడుతున్నారట.

రాయచోటిలో దూరంగా ఉండాల్సిందిగా కోట్ల హోం మంత్రికి అప్పుడే ఆదేశాలు జారీ చేసినట్లు వినికిడి. పాణ్యంలో గెలుపు ఖాయం కాబట్టి, ఎన్నికయ్యాక రాష్ట్ర రాజకీయాల్లో తన పట్టు

కొరవ 7 వ పేజీలో

**Dr. C.V. RAMAN JUNIOR COLLEGE**

(Recognised by Govt. of AP)
Tekkemitta, NELLORE – 524 003.
Phone: 28977

EXCLUSIVELY FOR Bi.P.C. & M.P.C. GROUPS - CO-EDUCATION - BOTH ENGLISH & TELUGU Media

S.S.C. పరీక్షలు వ్రాసినటువంటి విద్యార్థులకు సెలవులలో "FREE FOUNDATION COURSE"

మా అనుభవములో ఇంటర్మీడియెట్ కోర్సులో చేరినటువంటి విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొనుట గమినించినాము.

ఇందుకు ప్రధాన కారణాలు: 1. ఇంటర్మీడియట్ సిలబస్ చాలా అధికము మరియు కష్టతరముగా ఉండుట. 2. ఇంటర్మీడియట్ ప్రశ్నా పత్రముల లో చాయిస్ దాదాపు లేకపోవుట (S.S.C. ప్రశ్నా పత్రంలో చాయిస్ చాలా ఎక్కువగా ఉండుట గమనించండి) 3. ఇంటర్మీడియట్ పరీక్షలలో మౌళిక పాఠ్యాంశాలకు ఎక్కువ ప్రాధాన్యత యివ్వడం (పాఠశాల స్థాయిలో అందుకు తగ్గ విధంగా శిక్షణ లేకపోవడం.)

S.S.C. లో అధిక మార్కులు సాధించినటువంటి విద్యార్థులు కూడా ఇంటర్మీడియట్‌లో పాస్ మార్కులు తెచ్చుకొనుటకు కూడా శ్రమించ వలసి యుండుట గమనార్హం.

పై విధంగా ఇంటర్మీడియట్ కోర్సులో అనేక సమస్యలు ఎదుర్కొను విద్యార్థులు అదే కాలంలో మెడికల్ మరియు ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలకు కూడా సిద్ధంగా ఉండవలసి ఉంటుంది. పై సమస్యలను దృష్టిలో ఉంచుకొని మా కళాశాల యందు ఈ ప్రత్యేక **Foundation Course** ను ప్రవేశ పెట్టడమైనది.

ఏప్రెల్ 5 వ తేది నుంచి క్లాసులు ప్రారంభమగును.

పూర్తి వివరములకు ఆఫీసు వద్ద సంప్రదించండి.

కె. మధుసూదన్ రెడ్డి
కరస్పాండెంట్

Roopa Ads., Phone: 25885

# జిల్లా వార్తలు

## కోవూరు దేశం సభ రసాభాస

కోవూరు టౌన్‌లో తెలుగుదేశం పార్టీ జనచైతన్య యాత్ర పెళ్ళకూరు ప్రభాకర రెడ్డి, శ్రీ నెల్లూరు మునిసిపల్ మాజీ ఛైర్మన్ బి. రమేష్ రెడ్డిల ఘర్షణతో రసాభాస అయింది. ప్రభాకర రెడ్డి పాపం చేతి చిలుము వదిలించుకొని పూలమాలలు, బొట్లతో దర్శనాలు సృష్టించారు. ఖాళీ అయిన కోవూరు సీటు పై ఆశ రెపరెప లాడుతున్న వాళ్ళు కదా మరి! ఈ సీటు పై రమేష్ రెడ్డికి కూడా కన్ను పడిందని వినికిడి. ఆ ముందు చూపుతోనే కాబోలు అతను మంది మార్బలంతో కోవూరు పై దండెత్తారు. జనం సంగతి, చైతన్యం సంగతి మర్చిపోయి ఇద్దరూ జిందాబాద్ నినాదాలతో హోరెత్తించే సరికి పరిశీలకుడుగా హాజరైన కోడెల శివప్రసాద్‌కు వెర్రెత్తి పోయింది. నోరు పగిలేలా కేకలు వేసి అందరి నోళ్లు మూయించారు. తర్వాత సభ ప్రశాంతంగా జరిగింది. పెళ్లకూరు, శివప్రసాద్, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తదితరులంతా కసి తీరా కాంగ్రెస్‌ను తిట్టి అలసిపోయి ఇళ్లకు వెళ్లారు.

### అల్లూరులో సభ

జనచైతన్య యాత్రలో భాగంగా అల్లూరులోనూ తెలుగుదేశం సభ జరిగింది. చంద్రమోహన్, పెళ్లకూరు ప్రభాకర రెడ్డి, జి.ప్ర.ప. మాజీ ఛైర్మన్లు బేగా నారసింహా రెడ్డి, ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి, అల్లూరు సర్పంచ్ మేదా అశోక్ కుమార్ రెడ్డి కన్వీనర్ ఆర్. బాబు రావు తదితరులంతా మాట్లాడారు. పేట బస్టాండ్‌లో పతాకా విష్కరణ చేశారు.

## అల్లూరు ఆస్పత్రిలో బావి త్రవ్వారు!

గత కొన్నేళ్లుగా అల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నీటి వసతి లేక రోగులు పడే బాధలు వర్ణనాతీతంగా వుండేవి. అక్కడ డాక్టర్ గా పనిచేసి తరువాత జిల్లా వైద్యాధికారియైన శ్రీ ఏ. కృష్ణారెడ్డి ట్యాంక్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారే తప్ప, పని పూర్తి చేయించ లేక పోయారు. హాస్పిటల్‌లో ఏదో ఒక మంచి పని చేసి చూపెట్టాలన్న తపన గల అల్లూరు వైశ్య యువ ప్రముఖుడు శ్రీ దేగిపర్తి సత్యనారాయణ 5 వేల రూపాయలు పైగా ఖర్చు పెట్టి బావి త్రవ్వించారు. మొత్తానికి మంచి నీళ్లే పడి రాత శ్రమ ఫలించింది. రోగుల దప్పిక తీరింది. నిత్యం వందలాది మంది వచ్చే హాస్పిటల్‌కు ఒక మంచి పని చేసిన సత్యనారాయణ అభినందనీయుడే.

పశువుల మందులు
అన్ని ప్రముఖ కంపెనీల పశువుల మందులు మా వద్ద లభించును
వివేకా మెడికల్స్
16/1295/3, పొగతోట - నెల్లూరు
ఫోన్: 27691

## గూడూరు రైల్వే స్టేషన్ తనిఖీ

గూడూరు రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల తీరును దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ మేనేజరు శ్రీ పి. చిదంబరం ఇటీవల తనిఖీ చేసారు. నిర్దేశించిన లక్ష్యాన్ని మించి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసిన సిబ్బందిని ప్రశంసించారు. స్టేషన్‌లో నిరుపయోగంగా వున్న మరుగు దొడ్లను వుపయోగంలోకి తెస్తానన్నారు. స్టేషన్ స్టేషన్ పరిస్థితులు సూపరింటెండెంట్ సుధీర్ డి.వి. ఎం. కు వివరించారు.

### పాత్రికేయునికి సన్మానం

వెంకటగిరి లోని కళా సంస్థ నట సమాఖ్య ఆధ్వర్యంలో వుగాది పర్వదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సాహిత్య సభలో మాజీ శాసన సభ్యులు శ్రీ వి. భాస్కర సాయికృష్ణ యాచేంద్ర, గూడూరులోని ప్రముఖ వైద్యులు డాక్టర్ సి. ఆర్.రెడ్డి, పి.ఆర్. డబ్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. మోహరమణి, విశ్వోదయ ఇంగ్లీషు లెక్చరరు వి.వి.ఆర్. ప్రసాద రావు పాల్గొన్నారు. జర్నలిస్టుగా 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్న పి. రాజయ్యను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. నట సమాఖ్య సంస్థ తొలి కార్యదర్శిగా రాజయ్య చేసిన సేవలను ప్రస్తుత సంస్థ అధ్యక్షుడు బి. సీతారామయ్య ప్రస్తుతించారు.

## వెంకటగిరి పోలీసు జులుం!

పోలీసు శిక్షణలోనే ఏదో లోపం వుందా అన్పిస్తుంటుంది – 'మన పోలీసులు ప్రవర్తన చూస్తుంటే! మొన్న 29 తేది వేకువన వెంకటగిరి రైల్వే స్టేషన్ క్యాంటిన్‌కు, పోలీసు బెటాలియన్‌కు చెందిన పురుషోత్తం అనే హెడ్ కానిస్టేబిల్, జీపు డ్రైవరు వచ్చారట. టీ త్రాగి, గమ్మున వెళ్లి పోతుంటే అంగడి యజమాని డబ్బులడిగాడట. దానికే ఆ కానిస్టేబిల్ గారికి కోపం పొడుచుకొని వచ్చింది. యజమానిని ఛండాలపు పదజాలంతో తిట్టడంతో పాటు, బెల్టు తీసి కొట్టబోయాడట. ప్రక్కనే వున్న ఆటో డ్రైవర్లు నివారించబోతే వారి మీదకి విరుచుక పడ్డాడట. ఈలోగా రైల్వే సిబ్బంది వచ్చి సర్దిచెప్పి పంపేశారు. బెటాలియన్ అధికారులు ఈ కానిస్టేబిల్ పై తగిన చర్య తీసుకుని, బుద్ధి చెప్పకుంటే పోలీసుల పట్ల స్థానికుల విద్వేష భావం ఏర్పడుతుంది.

### కావలి గురుకులం వార్షికోత్సవం

కావలి భగవాన్ సత్యసాయి గురుకులం 8 వ వార్షికోత్సవం గురుకుల వ్యవస్థాపకులు శ్రీ వి. కోటేశ్వర రావు అధ్యక్షతన జరిగింది. పుర ప్రముఖుడు డాక్టర్ ఓబయ్య ముఖ్య అతిథిగా పాల్గొని గురుకులాన్ని క్రమశిక్షణతో నడుపుతూ వుత్తమ ఫలితాలు సాధిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. ప్రధానోపాధ్యాయిని శ్రీమతి డి. వసుంధర వార్షిక నివేదిక చదువగా డాక్టర్ గౌరి రంగ నాయకి వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులంద జేసింది. చివరన పిల్లలు పాల్గొన్న సాంస్కృతిక కార్యక్రమాలు ముచ్చటగా వుండినాయి.




ICY N SPICY
A/C PARLOUR ✆ 29453

730 days of Sweet N Cool Success Made Us To Celebrate 2nd Anniversary in the Very Presence of 'U'

వెలకట్టలేని మీ ఆదరణ..
మరపురాని మీ అభిమానం...
మేము జరుపుకొంటున్న ద్వితీయ
వార్షికోత్సవానికి నిదర్శనం!
రండి ఆనందోత్సవాలలో మీరు భాగస్వాములై
మా సంతోషాన్ని మీరూ పంచుకోండి

Kwality Ice Cream

Our Heartful Thanks to beloved Customers, Friends and Special Regards to

Mr. K. VENKATARAMANA
Managing Director, VBC Foods Pvt. Ltd.,

Mr. P.V. PRASANNA REDDY
Chief Executive, Raghava Group of Industries

.... C. Praveen Kumar Reddy, MA.
.... K. Siva Kumar Reddy, (USA)

Compliments From:

TOP SPOT — Kwality ICE CREAM PARLOUR&CAKEPOINT Dargamitta, Nellore-4

R — RATNAM RESIDENTIAL COLLEGE CANTEEN

N — NARAYANA RESIDENTIAL COLEGE CANTEEN

5 STAR BAKERY — BAKERY & Kwality PARLOUR NELLORE-1

SNOW FALLS — Kwality PARLOUR & BAKERY, RAMALINGAPURAM, NELLORE - 3

Authorised Distributor For Kwality Ice Creams To Nellore District

For Party Orders Contact: ✆ 29453

M/s KSK AGENCIES
No. 10, 11 & 12, Sivasai Complex, Nellore.



కృష్ణం కమలపత్రాక్షం పుణ్య శ్రవణ కీర్తనం :: వాసుదేవ జగత్సర్వం నౌమి నారాయణం హరిం

నెల్లూరు మూలపేటలో వేంచేసి యుండు

# శ్రీ వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవములు

## 1.4.93 నుండి 13.4.93 వరకు జరుగును

| తేది | వారము ఉత్సవములు | బ్రహ్మోత్సవ సాంస్కృతిక కార్యక్రమములు - రాత్రి 7 గంటల నుండి |
|---|---|---|
| 1.4.93 | గురువారం అంకురార్పణ | 7 లెటర్స్ ఆర్కెష్ట్రా, నెల్లూరు వారిచే పాటకచేరి జరుగును. |
| 2.4.93 | శుక్రవారం ఉ. ధ్వజారోహణము<br>రా. శేష వాహనము | 1. శ్రీ రాజరాజేశ్వరి నృత్యనికేతన్ వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శనలు. నాట్యాచార్యులు శ్రీ వి. వి. మౌళిగారి శిష్య బృందముచే.<br>2. శ్రీ విఘ్నేశ్వర, సరస్వతి, వెంకటేశ్వర నాట్యమండలి నెల్లూరు వారిచే 'సత్యహరిశ్చంద్ర' పౌరాణిక నాటకము |
| 3.4.93 | శనివారం ఉ. సూర్యప్రభ<br>రా. హంస వాహనము | ఆల్ యిండియా రేడియో ఆర్టిస్ట్ శ్రీమతి కె. అమ్మాజీ భాగవతారిణి తెనాలి వారిచే హరికథా కాలక్షేపము. |
| 4.4.93 | ఆదివారం ఉ. యాళి ఉత్సవము<br>(సింహవాహనము)<br>రా. చంద్రప్రభ | 1. శ్రీ జి. రామమోహన రావు అండ్ పార్టీ (ఎ.ఐ.ఆర్. ఆర్టిస్ట్) విజయవాడ వారిచే 7 తీగల వయోలిన్ సోలో కచ్చేరి జరుపబడును.<br>2. శ్రీ రామప్రసాద్ కళా నిలయము వారిచే 'నరకాసుర వధ' అను పౌరాణిక నాటకము ప్రదర్శింపబడును. |
| 5.4.93 | సోమవారం ఉ.చప్పరం<br>రా. వెండి హనుమంతసేవ | ప్రపంచ ప్రఖ్యాత కూచిపూడి నృత్య కళాకారిణి కుమారి మంజుభార్గవి, బెంగుళూరు మరియు కుమారి భవాని గార్లచే కూచిపూడి నృత్య ప్రదర్శనలు (శంకరాభరణము సినీ ఫేం) |
| 6.4.93 | మంగళవారం ఉ. మోహిని (గిన్నె భిక్ష)<br>రా. గరుడసేవ | విశ్వవిఖ్యాత కూచిపూడి ఆర్ట్ అకాడమీ, మద్రాసు డాక్టరు శ్రీ వెంపటి చిన సత్యం గారి బృందముచే కూచిపూడి నృత్యములు. |
| 7.4.93 | బుధవారం రా. కళ్యాణము<br>(సాయంత్రం 6 గంటలకు) | దక్షిణ భారత దేశములో గొప్ప పేరు గాంచిన నాదస్వర విద్వాంసులు. నాదస్వర సామ్రాట్ శ్రీ పి.కె. మధురై మరియు శ్రీ పి.కె. యమ్. రవి అండ్ పార్టీ వారిచే నాదస్వర యుగళము (తమిళనాడు స్టేట్ ఆర్టిస్టులు) |
| 8.4.93 | గురువారం రథము | 1. ఆకాశవాణి దూరదర్శన్ గాయకులు శ్రీ మతి రాళ్లపల్లి సుబ్బలక్ష్మి, శ్రీ అల్లా కృష్ణమూర్తి గారిచే భక్తి గీతాలాపన, సహగాయనీ గాయకులు నెల్లూరు వాస్తవ్యులు శ్రీమతి రాళ్లపల్లి అనూరాధా మరియు కుమారి రాళ్లపల్లి గాయత్రీదేవి, అడ్వొకేటు, నెల్లూరు.<br>2. శ్రీ నేతాజి నాట్యమండలి, నెల్లూరు వారిచే బాలనాగమ్మ అను గొప్ప పౌరాణిక నాటకము ప్రదర్శింపబడును. |
| 9.4.93 | శుక్రవారం ఉ. వెన్నె తాళి ఉత్సవము<br>రా. గుర్రం వాహనము | 1. ప్రఖ్యాత మిమిక్రీ ఆర్టిస్టు (శ్రీదేవి పెళ్ళి క్యాసెట్ ఫేం) శ్రీ యం. ఆర్. ప్రసాద్, గుంటూరు వారిచే మిమిక్రీ, మైపాడు రాజాచే స్పెషల్ గెటప్స్ అండ్ మప్పెటరీ మరియు శ్రీ సి.వి. రమణ, హైదరాబాద్ వారిచే మ్యాజిక్ ప్రదర్శనలు ప్రదర్శించబడును.<br>2. శ్రీ శ్రీనివాస నాట్యమండలి వారిచే 'అర్జున గర్వభంగం' అను పౌరాణిక నాటకము ప్రదర్శించబడును. |
| 10.4.93 | శనివారం ఉ. తీర్థవాది (ముసుగుసేవ)<br>రా. పొన్న వాహనం | 1. కుమారి యస్. చాముండేశ్వరి అను 10 సం.ల బాలికచే హరికథా కాలక్షేపము.<br>2. శ్రీ షణ్ముఖ ఆంజనేయరాజు అండ్ పార్టీ వారిచే (1) గయోపాఖ్యానము (వార్‌సీన్). మరియు శ్రీ రామాంజనేయ యుద్ధము అను గొప్ప పౌరాణిక నాటకము ప్రదర్శింపబడును. |
| 11.4.93 | ఆదివారం రా. అవరోహణము | 1. కళామందిర్ దాశరథి సమర్పించు 'విశ్వరూపము' అను పౌరాణిక నాటిక సీను.<br>2. శ్రీ రాజరాజేశ్వరి నాట్య మండలి (శ్రీ సి.హెచ్. వెంకటేశ్వర రావు అండ్ పార్టీ) వారిచే మోహిని భస్మాసుర అను పౌరాణిక నాటకము ప్రదర్శింపబడును. |
| 12.4.93 | సోమవారం వడాయత్తు - 1 | శ్రీ నటరాజ నాటక కళాసన్నిధి (రిజిష్టర్డ్) వారిచే పాండవోద్యోగము అను పౌరాణిక నాటకము ప్రదర్శించబడును. |
| 13.4.93 | మంగళవారం వడాయత్తు - 11 | శ్రీ రసమంజరి ఆర్ట్స్, మూలపేట వారిచే నాటికలు ప్రదర్శించబడును. |

**కావున భక్తులెల్లరూ విచ్చేసి, శ్రీ స్వామి వారి, అమ్మ వార్లను దర్శించి, తీర్థప్రసాదములు స్వీకరించి, పై కార్యక్రమములను జయప్రదము చేయవలసినదిగా కోరుచున్నాము.**

గమనిక: 5.4.93 తేది మరియు 6.4.93 తేదిలలో మస్తాన్ అండ్ పార్టీ (40 మంది) తెనాలి వారిచే గొప్ప బ్యాండ్ వాయిద్యం కలదు.

*భవదీయులు*

శ్రీ వేణుగోపాలస్వామి వారి వంశపారంపర్య ధర్మకర్తలు

మజ్జిగ చంద్రమోళిరెడ్డి, మేనేజింగ్ ట్రస్టీ

ట్రస్టీలు

ఆనం వివేకానందరెడ్డి, ఆనం చంద్రశేఖరరెడ్డి, మన్నెం లక్ష్మీనాథ్‌రెడ్డి, తుమ్మల సుబ్బారెడ్డి

కె.వి. నారాయణ – మేనేజర్

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET Printing at Nayagara Books (Pvt) Ltd.